


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం ఫిబ్రవరి 06 , 2024 | 10 పేజీలు


## ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని,ఒకే వేదికగా ప్రజల సంబంధిత అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.తరువాయి..2లో

## ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ,ఫిబ్రవరి 05 సూర్య మేజర్ న్యూస్,**

ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ధరణి, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు, తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు ఆదేశించారు.పెండింగ్లో ఉన్న దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తుదారులకు వ్రాత పూర్వకంగా సమాచారం అందించాలాబీని సూచించారు.అనంతరం పరిశ్రమల శాఖ పై సమీక్షిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధికల్పన కొరకు సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పీఎం విశ్వ కర్మ యోజన పథకం పై విస్తృత


తరువాయి..2లో

అవగాహన కల్పించాలని, నిరుద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన అడ్డగుట్ట సతీష్ కుమార్ తాను దివ్యాంగుల పెన్షన్ పొందానని, సదరం సర్టిఫికెట్ రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకోగా 0 శాతంగా ధ్రువీకరించారని, దీనిని సవరించి తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన, కాగజ్ నగర్ మండలాలకు చెందిన కార్నాదం సత్తక్క, పిర్సింగుల శకుంతల తమ తాతల నుండి వచ్చిన ఆస్తిని తమకు తెలియకుండా వేరే వ్యక్తులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.వాంకిడి మండలం సడక్ గూడ గ్రామానికి చెందిన షేక్ షకీల బి నిరుపేద అయిన తనకు నిలిపివేసిన రేషన్ కార్డును పునః ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం సదాశివపేట గ్రామానికి చెందిన సిడాం రామారావు తన పేరిట రిజిస్ట్రేషన్ కావలసిన భూమిని తన కుమారులు అక్రమంగా తమ పేరిట చేసుకున్నారని, తనకు తన కుమారుల నుండి ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.


తరువాయి..2లో

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ,ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణిలో 47 దరఖాస్తులు వచ్చాయని,జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు,ఉపాధి, పెన్షన్ల పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...

జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పెండింగ్ లేకుండా పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. లక్షెట్టిపేట మండలానికి చెందిన రైతులు గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద తాము భూములు కోల్పోయామని, ప్రస్తుతం జాతీయ రహదారి కొరకు మిగిలిన భూములను సేకరించడం జరుగుతుందని, తాము ఇట్టి భూములపై ఆధారపడి జీవిస్తున్నామని, తమ భూములను సేకరణ నుండి మినహాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తీన్మార్ మల్లన్న టీం 7200 అధ్యక్షులు మహేష్ వర్మ తన దరఖాస్తులో నస్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. జైపూర్ మండలానికి చెందిన గొల్ల కురుమలు తాము 2వ విడత గొర్రెల పంపిణీ పథకం క్రింద డి.డి.ల ద్వారా డబ్బులు చెల్లించామని, తమకు పథకం అమలు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం సూరారపుగూడ, రేండ్లగూడ, లింగయ్యపల్లె, చింతలపల్లె గ్రామాల రైతులు తాము జన్నారం మండల కేంద్రానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణంలో తమ పట్టా భూములను ఇవ్వగా అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టారని, భూములు ఇస్తామని చెప్పి ఇద్దరు పట్టాదారులు ప్రస్తుతం ఇవ్వమనడంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం 2వ జోన్కు చెందిన ఎండి. అంకుషావలి పుట్టుకతో దివ్యాంగుడైన తనకు ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఉయ్యాల లింగయ్య, గోరంటల రాజన్న, లింగంపల్లి అంకయ్య మాజీ నక్సలైట్లు అయిన తాము జనజీవన స్రవంతిలో కలిసినప్పుడు పునరావాసం కల్పించి ఇస్తానని చెప్పిన భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పురగిరి క్షత్రియ పెరిక కుల సంక్షేమ సంఘం బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అకిరెడ్డి శంకర్ తన దరఖాస్తులో సంక్షేమ సంఘం కొరకు బెల్లంపల్లి పట్టణంలో 2 ఎకరాల ప్రభుత్వ / సింగరేణి భూమి ఇప్పించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన జంజిరాల శంకర్ తనకు చెందిన భూమిని ఆక్రమించి అక్రమంగా పట్టా చేసుకొని ఇంటి నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేస్తున్న వారికి అనుమతి నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజన్న తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో 65 దరఖాస్తులు వచ్చాయని, త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

మొదటి పేజీ తరువాయి...



కాగజ్ నగర్ పట్టణానికి చెందిన వనితరాణి తాను డిగ్రీ పూర్తి చేశానని, తన భర్త అనారోగ్య కారణాలతో పిల్లల పోషణ భారంగా ఉందని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం రణవల్లి గ్రామానికి చెందిన ఎం. అస్వినా తనకు 90 శాతం మూగ, చెవిటి వికలాంగత్వం ఉందని, పెంచికల్ పేట మండలం జాంబాయిగూడ గ్రామానికి చెందిన చౌదరి వెంకటేష్ తన కుడి కన్ను 100 శాతం కనపడదని, గతంలో నిర్వహించిన సదరన్ శిబిరంలో 0 శాతంగా నమోదు చేయడంతో తాము పెన్షన్ నష్టపోతున్నామని, తమకు అర్హతతో సదరం సర్టిఫికెట్ జారీ చేసి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని రాజంపేట గ్రామస్తులు తమ గ్రామంలో వీధిదీపాలు, మురుగు కాలువలు, సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్నామని, ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం చిలుకమారిగూడ గ్రామానికి చెందిన ఎర్రవోతుల శంకరయ్య తమ తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, వివరాలు ఆన్ లైన్ చేయు సమయంలో ఇతరుల పేరిట నమోదు చేయడం జరిగిందని, సవరించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మొదటి పేజీ తరువాయి..



ఈ పథకం క్రింద వడ్రంగులు, పడవల తయారీదారులు, ఆయుధ / కవచ తయారీదారులు, కమ్మరులు, సుత్తి, ఇంకా పరికరాల తయారీదారులు, తాళాల తయారీదారులు, బంగారం పని ని చేసే వారు, కుమ్మరులు, శిల్పులు (ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసేటటువంటి వారు), రాళ్ళను పగులగొట్టే వృత్తిలో ఉండే వారు, చర్మకారులు /పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు, గంపలు/చాపలు/చీపురులను తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువుల ను చేసే వారు, (సాంప్రదాయిక ఆటబొమ్మల రూపకర్తలు), క్షురకులు (నాయీ వృత్తిదారులు), మాలలు అల్లే వారు, రజకులు, దర్జీలు, చేపల ను పట్టేందుకు ఉపయోగించే వలల ను తయారు చేసేవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సిఎస్‌సీ సెంటర్స్, గ్రామ /వార్డు సచివాలయాల్లో కూడా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో లక్ష రూపాయలు ఋణం మంజూరు చేయడం జరుగుతుందని, నిర్ణిత సమయంలో చెల్లించిన వారికీ తిరిగి 2 లక్షల ఋణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ ప్రజావాణిలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు,మైనారిటి సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్,మున్సిపల్ కమీషనర్ శైలజ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక ఒప్పంద పద్ధతిన బ్యూటిషన్ శిక్షణ ఇచ్చే మహిళా అభ్యర్థులకు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి

**ఆసిఫాబాదు,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో నడుస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో్,బేటీ పడావో స్కీం లో భాగంగా ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు కాగజనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 45 రోజులు బ్యూటిషన్‌లో శిక్షణ ఇచ్చేందుకు బ్యూటిషన్ కోర్స్‌లో శిక్షణ పొందిన,అనుభవజ్ఞులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6 నుండి 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మహిళా అభ్యర్థులు విద్యార్హత మరియు శిక్షణలో పొందిన ధ్రువపత్రాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో (జి -7) అందించాలన్నారు వయసు 35 సంవత్సరాల,లోపు మరియు స్థానిక మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. 45 రోజులు శిక్షణ పూర్తి అయిన తర్వాత ట్రైనర్ కి 30 000 /- జీతం అందించబడుతుంది. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం పని వేళలో సంప్రదించాలని సూచించారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919415934.

సూర్య
మంగళవారం, 06 ఫిబ్రవరి 2024

# క్రీడలతోనే మానసికోల్లాసం. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**నేరడిగొండ,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,అన్నారు.సోమవారం మండలంలోని వాగ్ధరి గ్రామ బంజారా ఉషోదయ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అనిల్ అన్న విజయానికి అంకితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుందని అన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి క్రీడా పోటీలు దోహద పడతాయని అన్నారు. క్రీడల వలన ఆరోగ్యం,మానషిక ఉల్లాసం కలుగుతుంది.యువకులు క్రీడల్లో రాణిస్తూనే సమాజ సేవలో ముందుకు సాగాలని కోరారు.అనంతరం బోథ్ ఎక్స్‌రోడ్‌లో ఉన్న పుట్టాను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున్న క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

# ఏఐఎస్బి ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ఏఐఎస్బి ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు 10వ తరగతి విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఏఐఎస్బి పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షను నిర్వహిస్తుందని అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటంలతో ముందుకెళ్తున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి విద్యార్థులు చదువులో కూడా ముందుండాలని కోరుకుంటూ మంచిర్యాల జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ అన్నారు. విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీయాలనే లక్ష్యంతో ఏఐఎస్బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ పరీక్షకు జిల్లాలో ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు.

# 6వ రోజుకు చేరిన శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల నిరాహార దీక్ష

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్:**





మంచిర్యాల జిల్లా కేంద్రం పాత మంచిర్యాలలోని శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులు తమకు రావాల్సిన బకాయిలు, కంపెనీ మూత బెనిఫిట్లు కోసం పవర్ ప్లాంట్ గేట్ ముందు చేస్తున్న నిరాహార దీక్ష సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరింది.ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ కార్మికుల అధ్యక్షుడు కుంటాల శంకర్, బి ఎం ఎస్ మంచిర్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట్ల శ్రీధర్ మాట్లాడుతూ పవర్ ప్లాంట్ మూసివేసి 14 నెలలు అవుతున్న కార్మికులకు రావాల్సిన వేతనాలు, బెనిఫిట్స్ యాజమాన్యం చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థికంగా, మానసికంగా చాలా ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. పవర్ ప్లాంట్ ఎండి ముల్క కొమరయ్య పవర్ ప్లాంట్ స్థాపన కోసం స్థానికల నుండి చౌకగా భూమి తీసుకున్నారని, నేడు ఈ ప్లాంట్ స్థాపించిన భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుందని, అంత లాభం పొందిన కంపెనీ ఎండి ముల్క కొమరయ్య కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల ప్రకారం తక్షణమే తమ బకాయిలు చెల్లించి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల బకాయిలు చెల్లించే విషయంలో కాలయాపన చేయడం మంచిది కాదని, యాజమాన్యం వైఖరి ఇలాగే మొండిగా ఉంటే హైదరాబాదులో ఉన్న పవర్ ప్లాంట్ ఎండి ముల్క కొమరయ్య ఇంటి నీ కార్మికుల కుటుంబ సభ్యులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్మికుల వేతనాలు, బెనిఫిట్స్ సమస్యలు పరిష్కరించాలని లేబర్ కమిషనర్ ని, స్థానిక ఎమ్మెల్యేని కలవడం జరిగిందని, అయినా యాజమాన్యం మొండి వైఖరి వీళ్ళ పోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జైపూర్ పవర్ ప్లాంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తొగరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ పాత శివకృష్ణ, కిషన్ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ,ఫిబ్రవరి,05,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థినిలు చదువు తోపాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకాంక్షించారు.



మండలకేంద్రంలోని కేజీబీవి పాఠశాల విద్యార్థినిలు,రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులను అభినందిస్తు, సోమవారం తన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటాలన్నారు,విద్యార్థులు చదువు తోపాటు క్రీడా రంగంలో రాణిస్తూ, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తూ పాటశాల,పేరు తోపాటు, తల్లిదండ్రుల పేర్లను ,నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,నాయకులు,పాల్గొన్నారు.

# అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలి

**-బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**-బెల్లంపల్లి సిఓఈ లో ఐఐటి నీట్ మెటీరియల్ పంపిణి**

బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సి ఓ ఈ)బెల్లంపల్లి విద్యార్థులకు ఐఐటి మరియు నీట్ ఫౌండేషన్ కోర్స్ మెటీరియల్ ను సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పంపిణీ చేశారు. అనంతం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యా సంవత్సరం పలు జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ అత్యును గతంలో ఉన్నత విద్యా అవకాశాలు సాధించిన వివరాలను ప్రిన్సిపల్ ఐనాల సైదులు ఎమ్మెల్యే కు వివరించగా ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని సాధించాలని ఆయన అబిలషించారు.ఈ సందర్భంగా కళాశాలలో కావలసిన అదనపు తర్వాత గదులు ఇతర సౌకర్యాల విషయమై ప్రిన్సిపల్ పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ కళాశాలలో కావలసిన సౌకర్యాలు ప్రాధాన్యత అంశలను బట్టి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార జాయింట్ కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, పేరెంట్స్ కమిటీ గౌరవాధ్యక్షులు దాగం తిరుపతి, అధ్యక్ష కార్యదర్శులు పూదరి నగేష్ గౌడ్, గోగర్ల రమేష్, సభ్యులు ఇప్పరవి,అడ్డూరి వెంకటస్వామి,వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,జెవిపి పొన్నం శ్రీనివాస్,ఉపాధ్యాయులు యండి కౌసర్, కె.రాజేశ్వర్,దత్తప్రసాద్,గణపతి, తదితరులు పాల్గొన్నారు.



# నిందితుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి

-ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆగని అరాచకాలు

-వార్డెన్ పై వెంటనే సస్పెండ్ చేయాలి -నిందితులను కటినంగా శిక్షించాలి

-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్ డిమాండ్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

భువనగిరిలో పదోవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. విద్యార్థుల వసతి గృహంలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు. ఆటో డ్రైవర్లను వార్డెన్ వసతి గృహాల్లో ఎలా అనుమతించరు. పదే పదే పిర్యాదు చేసిన వార్డెన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. వసతి గృహాల్లో భద్రత వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి లేడు రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతోంది. రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన లేదు. ఈ ఘటనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఏబీవీపీ తరుపున హెచ్చరిస్తున్నాము. గత ప్రభుత్వం మంత్రులని, ఎమ్మెల్యేను ఎలా అయితే అడ్డుకున్నామో ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం మంత్రులకు, ఎమ్మెల్యేకు కూడా ఆ పరిస్తితి తప్పదు అన్ని హెచ్చరిస్తూ. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నిందితులపై కటినంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల వసతి గృహాల్లో కటిన భద్రత కల్పించాలి అన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఉత్పత్తి,ఉత్పాదకత పెంచి లక్ష్యాలను అధిగమించాలి

## - శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి

**శ్రీరాంపూర్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో శ్రీరాంపూర్ 3& 3ఏ గని యందు సోమవారం ఉత్పత్తి ఉత్పాదకత పెంచేందుకు గాను మల్టీ డిపార్ట్ మెంటల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్టీ డిపార్ట్ మెంటల్ టీం కన్వీనర్గా వ్యవహరిస్తున్న రఘు కుమార్,ఎస్.ఓ.టూ జిఎమ్,ఎస్ ఆర్ పి ఏరియా గనులలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచి లక్ష్యాలని అధిగమించడం, నాణ్యత ప్రమాణాల పెంపు, సంక్షేమం అంశాలపైన ప్రణాలికలను రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ర్ పి గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత కోసం కృషి చేయాలని, ఉత్పాదకత పెంచటం కోసం కార్మికులు ఎంత బొగ్గు ఉత్పత్తి చేయాలి, అలాగే యంత్రాల వినియోగం, లక్ష్య సాధన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా మాట్లాడుతూ తిరిగి ఈ మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు జరగడం ఆనందకరం అని తెలిపారు. గనులపై ఉన్న సమస్యల పై వారి దృష్టికి తీసుకువెళ్ళుటకు ఇది మంచి సాధనమని, ఉద్యోగులను ఉత్పత్తి వైపు నడిపించడంలో ఉపయోగపడుతుంది అని వివరించారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ విభాగదిపతులు అయిన చంద్ర శేఖర్ రెడ్డి,ఏరియా ఇంజనీర్ (ఈ &ఎం ) మురళీధర్,ఏజీఎం (ఫ్ &ఏ ),పి.అరవింద్ డీజీమ్ (పర్ ),చిరంజీవిలు, డీజీమ్ (ఐడ్ ) శ్రీధర్ రావు,ఏ ఎస్ ఓ ఉద్యోగులను ఉద్దేశించి తమ తమ విభాగానికి సంభందించిన విషయాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వార ఉద్యుగులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే కిరణ్ కుమార్ ఎస్ ఈ – ఐ ఈ డి, శ్రీనివాస్ సీనియర్ ప్రోగ్రామర్ ఐటీ , ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నుంచి కొమరయ్య , వీరభద్రయ్య,గని అధికారులు శ్రీధర్, ఇ మహేందర్, వై ప్రేమ్ కుమార్, కే అరుణ్ కుమార్, యూ సాయి శ్రావణ్, ఎం మల్లికార్జున్, పి శ్రీనివాస్, ఏ మురళీ చౌదరి, ఎస్ ర్ పి -3 పిట్ కార్యదర్శి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






# వీధి కుక్కలకు వింత రోగం



**బోథ్ టౌన్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలో తిరిగే వీధి కుక్కలకు వింత రోగం సోకింది. వ్యాధి సోకిన కుక్కల చర్మం మొత్తం ఊడిపోయి బక్క చిక్కి, బొచ్చు ఉడిన చోట పుల్లు పడి భయంకరంగా కనిపిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఒకటి రెండు కుక్కలకు మాత్రమే ఈ వ్యాధిసోకగా క్రమంగా వాటి సంఖ్య పెరుగుతోంది. ఈవిషయమై మండల పశు వైద్యాధికారి శ్రవణ్ ను సంప్రదించగా ఇది ఫంగస్ ద్వారా జంతువులకు సోకుతుందన్నారు. ముఖ్యంగా వీధి కుక్కల్లో ఎక్కువ వస్తుందని, ఇది బోథ్ మండలమే కాక అనేక మండలాల్లో తెలంగాణ వ్యాప్తంగా వీధి కుక్కలకు ఈ రోగం ఉందని తెలియజేశారు ఇది కేవలం చలికాలంలో మాత్రమే దుమ్ము ద్వారా వస్తుందన్నారు. దీంతో మనుషులకు ఎలాంటి ప్రమాదం ఉండదని, ఇది జంతు సంక్రమిత వ్యాధి మాత్రమే అని అన్నారు. పెంపుడు కుక్కలకు ఈ వ్యాధి సోకితే వెటర్నరీ హాస్పిటల్ ల్లో నెలకు రెండు నుంచి మూడుసార్లు టికా వాడితే తగ్గుతుంది అని అన్నారు. కాని,ఈ వ్యాధి బారిన పడుతున్న వీధి కుక్కలకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడంలేదు. కేవలం అనిమల్ బర్త్ కంట్రోల్ (ఎ.బి.సి) ప్రోగ్రాం ను మాత్రమే నిర్వహిస్తుంది. వాటిని పట్టుకొని వెటర్నరీ హాస్పిటల్ కు తరలించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు, వర్కర్లు పట్టించుకోవడంలేదు. ఈ కుక్క లను చూస్తేనే భయమేస్తుంది అని, ఈ కుక్కలు చిన్న పిల్లలకు, ముసలివాళ్లకు కరిస్తే పరిస్థితి ఏంటని ప్రజలు భయభ్రాంతులకు లోనావుతున్నరు. అధికారులు స్పందించి వ్యాధి సోకిన కుక్కల కు చికిత్స అందించాలి, లేనిపక్షంలో ఊరినుంచి తరిమేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఖబర్ధార్ రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రములో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన ఎంపీపీ తుల శ్రీనివాస్. బి.ర్. ఎస్ పార్టీ నాయకులు ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రజలకు ఎం సందేశం ఇస్తున్నారు అని అన్నారు. గౌరవ బి.ర్.ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మీద పదే పదె నోరు పారేసుకోవడం సరి కాదని,మీకు దమ్ము ఉంటే మీరు ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చారో అవి అమలు చేయండి అని అన్నారు ఈ వేదికగా రైతు రుణమాఫి ఎప్పుడు చేస్తారో ప్రజలకు చెప్పాలి, మి ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు నెలలు గడిచినా కూడా రైతుల ఖాతాలో రైతు బందు ఇంకా జమ కాలేదు, రైతులకు రైతు బంధు ఎప్పుడు వేస్తరు చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల బి. ర్. ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ గ్రామముగా ప్రకటించాలని

# బోథ్ రెవెన్యూ అధికారికి వినతి పత్రం

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని సాకేర గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్యనగర్ గ్రామ ప్రజలు బోథ్ తాహిసిల్దార్ కు తమ యొక్క డిమాండ్ తో ఉన్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వివరల్లోకి వీళ్తే, తమ గ్రామము 1960వ సంవత్సరం లో ఏర్పడిందని,ప్రస్తుతం మా గ్రామము లో చిన్న పెద్దలు కలిపి 800 వరుకు జనాభా కలదని,ఓటర్ల 510 కలదని,గ్రామములో 141 కుటుంబాలు అందులో గిరిజనులు 110 కుటుంబాలు 31 హరిజనులు కలరు మా గ్రామానికి ఇప్పటి వరకు రెవెన్యూ గ్రామముగా ప్రకటించలేదు. మా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రము,స్వయం సహాయక సంఘాలు,ఉపాధి హామీ పథకం, ఉన్నాయి కావున, అన్ని అర్హతలు కలిగి ఉన్నా మా గ్రామానికి రెవెన్యూ గ్రామముగా సర్వే చేసి ప్రకటించాలని కోరుచున్నామని గ్రామప్రజలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



# బాధితురాలికి భీమా చెక్కు అందజేత

**ఆదిలాబాద్,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఈజ్ గాం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సురేష్ మండల్,ఇటీవల మృతి చెందాడు. సైనిక సంక్షేమ శాఖ ద్వారా మంజూరు అయిన 2 లక్షల రూపాయల చెక్కును సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మృతిని భార్య తపోసే మండల్‌కు సోమవారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్,మాజీ సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత యాదవ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

భారత యాదవ సమితి మంచిర్యాల జిల్లా క్యాలెండర్‌ను సోమవారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించినారు. ఈ ఆవిష్కరణలో రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ యాదవ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, రాష్ట్ర సెక్రటరీ బుక్కరాజు,తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షులు గొర్రె తిరుపతి యాదవ్ ల చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఇలవేణి గంగన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని సతీష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు చిలకల మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముసుగే రవి కిరణ్ యాదవ్, జిల్లా సలహాదారులు గెల్లు రవీందర్ యాదవ్, జిల్లా నాయకులు సంఘ రవి యాదవ్, అనిల్ యాదవ్, జైపూర్ మండల్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మండల కార్యవర్గ సభ్యులు మోహన్ యాదవ్, రమేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, సంతోష్ యాదవ్, పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

**నిర్మల్ ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో ముందర రహదారిపై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు ఆదివారం ఆర్ & బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేశారు. ఈ సందర్భంగా వారికి ట్రాఫిక్ పోలీసులు సహకరించారు. ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, సాయి కృష్ణ మాట్లాడుతూ వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు.

## నంది అవార్డు అందుకున్న భూంపల్లి కార్తికాచార్యులు

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 5 సూర్య మేజన్ న్యూస్:**

వాస్తు జ్యోతిష్య పురోహిత రంగంలో విశేష ప్రతిభ కనబర్చినందుకు పురోహితులకు నంది అవార్డులు అందజేశారు దీనిలో భాగంగా ఆదివారం నాడు వరంగల్‌లో, యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ,తెలుగు వెలుగు సాహితీ వేదిక, విశ్వకర్మ గాయత్రి నాట్య కళావేదిక, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ మరియు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వహించిన వేడుకల్లో బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తికి చెందిన పురోహితులు భూంపల్లి కార్తికాచార్యులకు నంది అవార్డ్ వరించింది, సాహితీ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సభ్యులు కార్తికా చార్యులకు నంది అవార్డును అందజేశారు. వారికి అవార్డు రావడం పై స్థానికులు, కుటుంబికులు ఆనందం వ్యక్తం చేశారు.




# బిఆర్ఎస్ నాయకులారా అధైర్య పడకండి

**మంచిర్యాల రూరల్ , ఫిబ్రవరి 5 , సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో చెన్నూరు మాజీ శాసనసభ్యులు,మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఓటమితో భయపడాల్సిన అవసరం లేదని గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ కోసమని,ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కోసం కొట్లాడానికి కూడా పార్టీ శ్రేణులు అందరు సిద్ధంగా ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలని,ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి పదవిని బట్టి స్థాయిని బట్టి మాట్లాడాలని ,తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏ నాయకుడిని కూడ పరుష పదజాలంతో దూషించి లేదని కక్ష సాధింపు చర్యలు చేయలేదని,ఉద్యమ సమయంలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి లాంటి ఆంధ్ర ముఖ్యమంత్రులను తట్టుకొని నిలబడ్డ పార్టీ కేవలం బీఆర్ఎస్ పార్టీ నేనని గుర్తు చేశారు. ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినా కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్షమించి వదిలేసామని ప్రజాస్వామ్య స్ఫూర్తితో పద్ధతిగా పరిపాలన కొనసాగించామని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ రెడ్డి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రైతుబంధు డబ్బులు అడిగితే కాంగ్రెస్ మంత్రులు రైతులను చెప్పుతో కొడతా మంటున్నారని, ఆటో డ్రైవర్లు తిన్నదరగక ధర్నాలు చేస్తున్నారని అహంకారంతో మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు కోసం గత ప్రభుత్వంలో విడుదల చేసిన రూ. 7,700 కోట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్‌కి, కాంగ్రెస్ కాంట్రాక్టర్ల జేబుల్లోకిమలుపుకొని రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆక్షేపించారు.ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఒక గ్యారెంటీని కూడా పూర్తిగా అమలు చేయలేదని. డిసెంబర్ 9న చేస్తామన్న రుణమాఫీ,4 వేల రూపాయల పెన్షన్, 5వందల రూపాయల గ్యాస్, మెగా డీఎస్సీ. జాబ్ క్యాలెండర్ ఏ ఒక్క హామీ కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదన్నారు.పరిపాలన గాలికి వదిలేసి ఆస్తులు సంపాదించుకునే పనిలో పడ్డా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఖజానాపై గద్దల్లా వాలి దోచుకు తింటున్నారని ,హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మరల్చడానికి కేసీఆర్ ని బీఆర్ఎస్ నాయకులను తిడుతున్నారని. ప్రజల దృష్టిని మరల్చి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్లు కేంద్రంగాని పక్క రాష్ట్రాల వాళ్ళు కానీ మన ప్రాజెక్టుల వైపు చూడాలంటేనే భయపడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల అధికారాలన్నీ కేంద్రం చేతుల్లోకి పోయాయన్నారు. సాగునీరు లేక రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించేదుస్థితికి చేరుకుందని. పరిపాలన చేతకాక గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ బలం చూపిద్దామని పెద్దపల్లి పార్లమెంటుపై గులాబీ జెండా ఎగరేద్దామన్నారు. బీఆర్ఎస్ కుటుంబ పాలన అని విమర్శించారు కదా.. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో వినోద్, వివేక్ ఎమ్మెల్యేలు అయ్యారని. ఇప్పుడు తన కొడుకు వంశీకి ఎంపీ టికెట్టు కోసం ఆశపడటం కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు.సూటు బూటు వేసుకొని సూట్ కేసు రాజకీయాలతో రాజకీయాలను కలుషితం చేయడానికి కాకా కుటుంబ సభ్యులు మళ్లీ బయలుదేరారని. పెద్దపల్లి పార్లమెంటు స్థానం మొత్తాన్ని సామంత రాజులా వ్యవహరించాలని చూస్తున్నారని ఆయన అన్నారు.బిఆర్ఎస్ నాయకులు అధైర్య పడకుండా ప్రజల్లోకి పార్టీ చేసిన పనులను తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్ కుమార్ , పెంట రాజయ్య, అత్తి సరోజ , బండి రమేష్ ,పానుగంటి సత్తయ్య , పార్టీకి చెందిన ఎంపీపీలు సర్పంచులు , ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.







అనుకూలంగా తొమ్మిది మంది కౌన్సిలర్లు

## మద్దతు పలికిన బిఆర్ఎస్ బిజెపి ఇండిపెండెంట్ కౌన్సిలర్లు

**ఖానాపూర్ ఫిబ్రవరి 5 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అనుకూలంగా తొమ్మిది మంది కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు చేతులెత్తి అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికినారు. ఈ అవిశ్వాస తీర్మాన సమావేశం ఆర్డీవో రత్న కళ్యాణి నిర్వహించినారు. ప్రభుత్వ దేశాలకు అనుగుణంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను నియమిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లతోపాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల కొరకు ఈ.వి.ఎం. లను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆదిలాబాద ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికల కొరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఈవీఎం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ సి ఎల్ ఇంజనీర్ల సహాయంతో ప్రతి పరికరాన్ని పనిచేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డు లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 7వ తేదీన ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి కౌన్సిలింగ్

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం

**ఆసిఫాబాదు,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌లో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల నియామకానికి అర్హత గల అభ్యర్థుల జాబితా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ నోటీస్ బోర్డు, ఆన్ లైన్ లో పొందుపరచడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాలో గల అభ్యర్థులు ఈనెల 7వ తేదీన 10 గంటలకు అన్ని నిజ ధ్రువీకరణ పత్రాలను తీసుకొని జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జరుగునున్న కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, వివరాలకు కార్యాలయ నోటీసు బోర్డు, ఆన్లైన్‌లో www.asifabad.telangana.gov.in వెబ్ సైట్ నందు సంప్రదించాలని తెలిపారు.

## ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం

**భైంసా,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ప్రాక్టికల్ పరీక్షలను నిర్మల్ జిల్లా స్క్వాడ్ బృందం సభ్యులు ఆనందం మరియు జి.రాజన్న తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సమయత్తం కావాలని సూచించారు.వీరితో పాటుగా డిపార్ట్మెంటల్ అధికారి షేక్ చాంద్,కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ ఉన్నారు.

## నియోజక వర్గంలో పర్యటించిన జాన్సన్ నాయక్

**ఖానాపూర్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ నియోజక వర్గంలోనీ దస్తురబాద్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, కడెం మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి జాన్సన్ నాయక్ మాట్లాడుతూకార్యకర్తలే పార్టీకి బలం అని బిఆర్ఎస్ పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలని అన్నారు.తెలంగాణ కోసం ఉద్యమం చేసి తెలంగాణను సాధించుకున్న పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. కార్యకర్తలే బి ఆర్ ఎస్ పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తలు కలిసి మెలిసి ఉండాలని అన్నారు. కొత్త పాత తేడా లేకుండా సమన్వయంతో కలిసి మెలిసి పని చెయ్యాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి సైనికుల్లా కష్టపడి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**పరామర్శ...**

ఖానాపూర్ మండలం రాజుర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపెల్లి బద్దిరాజు తల్లి రాపెల్లి బుచ్చవ్వ సోమవారం ఉదయం స్వర్గస్థులు అవ్వగా విషయం తెలిసిన బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారి నివాసానికి వెళ్ళి బుచ్చవ్వ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాగజ్ నగర్ రైల్వే క్వార్టర్‌లో చోరీ

**కాగజ్ నగర్,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**



కాగజ్నగర్ పట్టణంలోని రైల్వే కాలనీ సమీపంలో గల రైల్వే క్వార్టర్ లో శనివారం రాత్రి చోరీ జరిగింది రైల్వే ఉద్యోగి రమేష్ క్వార్టర్ నంబర్ 47 లో గుర్తు తెలియని దొంగలు చొరబడి బంగారంతో పాటు వెండి ఆభరణాలను అపరించిన సంఘటన వెలుగులోకి వచ్చింది పట్టణ ఎస్సై కళ్యాణ్ తెలిపిన వివరాల ప్రకారం రైల్వేలో ఉద్యోగం చేస్తున్న రమేష్ స్వరూప దంపతులు రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లడానికి ఇంట్లో తాళం వేసి మంచిర్యాలకు బయలుదేరి వెళ్లగా అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు క్వార్టర్ తలపు తాళం ను పగులగొట్టి లోపలికి ప్రవేశించి చోరికి పాల్పడినట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. నివాస క్వార్టర్‌లో గల బీరువాలో నుంచి 15 గ్రాముల బంగారు ఆభరణాలు,20 తులాల వెండి ఆభరణాలు చోరికి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డాగ్ స్క్వాడ్, వేలిముద్రల సేకరణ బృందం సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కల్యాణ్ విలేఖరులకు తెలిపారు.

## ఖానాపూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ వశం

### - నెగ్గిన అవిశ్వాసం - కలెక్టర్ కు నివేదిక పంపుతామన్న ఆర్డీఓ

**ఖానాపూర్,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలోని చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ అబ్దుల్ కలీల్ పైన కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం సోమవారం నెగ్గడంతో ,ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది. గత నెల ఐదున మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాస పరీక్ష ఉండగా, హైకోర్టు ఉత్తర్వులతో అవిశ్వాస ప్రక్రియ నిలిచిపోయింది. హైకోర్టు స్టే ఎత్తి వేయడంతో సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్డిఓ రత్న కళ్యాణి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాస పరీక్ష ప్రవేశపెట్టగా 12 మంది కౌన్సిలర్లు ఉండగా 9 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చిన్నం ( రాజుర ) సత్యం, కిషోర్ నాయక్ , ఫౌజియ బేగం, అఫ్రిన ఖానం, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కావలి సంతోష్, జన్నారపు విజయలక్ష్మి,పరిమిలత,బిజెపి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లు నాయిని స్రవంతి, శ్రీనివాస్ 9మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.



### కలెక్టర్‌కు నివేదిక పంపుతాం..ఆర్డీవో

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాసం నెగ్గగా ఈ మేరకు ఆర్డిఓ రత్న కళ్యాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి రెండున కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్ ను కోరారని, ఫిబ్రవరి 5 న అవిశ్వాసం నిర్వహించడం కోసం కౌన్సిలర్లకు నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఖానాపూర్ మున్సిపాలిటీ సమావేశం మందిరంలో 12 మందికి గాను 9 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు అని, మొదట చైర్మన్ అంకం రాజేందర్ పైన తర్వాత వైస్ చైర్మన్ అబ్దుల్ కలీల్ పైన అవిశ్వాస నిర్వహించగా 9మంది కౌన్సిలర్లు అవిశ్వాసంకు అనుకూలంగా ఓటు వేశారని, దీంతో అవిశ్వాసం నెగ్గిందని ప్రకటించారు. ఈ ప్రతులు జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని ,తర్వాత ప్రభుత్వంకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. నూతనంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక తేదీని ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుందని తెలిపారు.

### ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తాం

### - రాజూర సత్యం, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్

– గత కొద్దిరోజులుగా నిలిచిపోయిన అవిశ్వాస ప్రక్రియ నేటితో ముగిసి పోయింది. పార్టీలకు అతీతంగా అవిశ్వాస ప్రక్రియకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారంతో ఖానాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుంటాం.

### సంబరాలు జరిపిన కాంగ్రెస్ నాయకులు

ఖానాపూర్ మున్సిపాలిటీ అవిశ్వాసం నెగ్గడంతితో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద రజూరా సత్యంను పూలమాలలతో సత్కరించడంతో పాటు, ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ, ఖానాపూర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయనంద్, షబ్బీర్ పాషా, అమనుల్ల ఖాన్, గంగ నర్సయ్య, నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ ముఖ్య నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ.వి.ఎం. మొదటి దశ తనిఖీ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్ :**




భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ చేపట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల ఈ.వి.ఎం. గోదాము, హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో గల స్ట్రాంగ్ రూమ్లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం.లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొదటి దశ తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 850 బ్యాలెట్ యూనిట్లు, 838 కంట్రోల్ యూనిట్లు, 1092 వి.వి. ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మొదటి దశ తనిఖీ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తనిఖీ సమయంలో తప్పనిసరిగా హాజరు కావాలని, ఎన్నికల విభాగం అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్ల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 335 గ్రామపంచాయతీలకు 175 మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, ఈనెల రెండవ తేదీన వీరు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై ప్రత్యేక అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజా ప్రతినిధులు లేని లోటు కనపడకుండా పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిత్యం జరిగే పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, హరితహారం క్రింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు పై పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి గ్రామ సర్పంచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో అక్రమ వెంచర్ల ఏర్పాటుపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో షాడో పోలింగ్ కేంద్రాలు, నెట్వర్క్ అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలు ఉన్నందున ఆ ప్రాంతాలలో నెట్వర్క్ సిగ్నల్ వివరాలు సేకరించి సెక్టోరల్ అధికారులకు అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలి.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్ :**

సర్పంచ్ పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీ నుండి బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మిషన్ భగీరథ ఈ.ఈ. మధుసూదన్తో కలిసి ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, నర్సరీ, త్రాగునీరు, విద్యుద్దీపాలు,మురుగుకాలువలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలలో పిచ్చి మొక్కలను తొలగించాలని, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఈ నెల 7 నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గం.ల నుండి ప్రారంభమవుతుందని, ఈ క్రమంలో ప్రత్యేక అధికారులకు వారి పరిధిలోని గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలిపారు. గ్రామాలలో గ్రామసభల నిర్వహణ, విధులు, నిధులు పూర్తి వివరాలు ఉంటాయని, గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ప్రతి మండలం నుండి ఒక అధికారి ప్రతి రోజు గ్రామపంచాయితీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామపంచాయతీలలో సంబంధిత అధికారులు సరైన సమాచారం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని ఓవర్హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రతి రోజు నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మారుమూల గ్రామాలకు సైతం శుద్ధజలం అందించే దిశగా కృషి చేయాలని, లీకేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. చిన్న మరమ్మత్తులను సంబంధిత అధికారుల అనుమతితో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పరిష్కరించాలని, నియోజకవర్గానికి ఆయా శాసనసభ్యుల సమన్వయంతో 1 కోటి రూపాయల చొప్పున గ్రామాలలో అవసరం మేరకు ఖర్చు చేయడం జరుగుతుందని, గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కార్యచరణ రూపొందించుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా పనులు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న సమీక్ష సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించినట్లయితే జిల్లా స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివిధ రకాల అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రత్యేక అధికారులు అన్ని గ్రామ పంచాయతీలలో నేడు గ్రామ సభలు నిర్వహించాలి

- గ్రామస్థాయిలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, పన్నుల వసూలకు ప్రత్యేక చర్యలు
- గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించిన
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ ప్రతినిధి,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పాలనాధికారి సమావేశం మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పాలనాధికారి,ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలసి ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులకు ఉన్న అన్ని అధికారాలు, బాధ్యతలు ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఉంటాయని,కొత్తగా వచ్చిన గ్రామ పంచాయితీ రాజ్ యాక్ట్‌లోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు అధికారులకు తగు సూచనలు చేశారు.మంగళ వారం అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు.పారిశుద్ధ్యం నిర్వహణలో భాగంగా గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలి. వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లపై చెత్తను తొలగించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు. తాగునీరు అందించటంలో మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలి. ఎన్ని ఇళ్లకు ఎన్ని లీటర్ల నీరు అందించేది రిజిస్టర్ చేయాలన్నారు.ఎంపీఓ,ఎంపీడీఓలకు అవగాహన కల్పించాలన్నారు.రాబోవు ఎండా కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పాటించి మైనర్ రెపర్స్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.పరిశుభ్రతతో ఆరోగ్యంలో భాగంగా గ్రామాల్లో అనారోగ్యం బారిన పడకుండా తాగునీరు అందించే ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలన్నారు.బోరు బావులు,మురికి కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పన్నుల వసూలలో ఇళ్లు, నల్లా పన్నులను క్రమం తప్పకుండా సమయానికి వసూలు చేయాలన్నారు.అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించి, గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. బడ్జెట్‌లో 10 శాతం పచ్చదనానికి కేటాయించాలన్నారు ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంగ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించాలన్నారు.సెప్టిక్ ట్యాంక్‌లు 2 గుంతల లోతు ఉండాలన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్, కార్యాలయం, పాఠశాలలు, కళాశాలలకు కమ్యూనిటీ ట్యాంక్ లను నిర్మించాలన్నారు.ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా 7న గ్రామ సభ నిర్వహించాలన్నారు. 15న గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ఉన్న ఏదైనా సమస్య పై అవగాహన, చర్చ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఈఓ సుధీర్, డీపీఓ శ్రీలత, డిఆర్‌డిఓ. విజయలక్ష్మీ వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి విపత్తులలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలి

## ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ పింటు నంది



**నిర్మల్,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

ప్రకృతి విపత్తు వరదలు,తుఫాన్,భారీ భూకంపాల సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ పింటు నంది అన్నారు.విపత్తుల సమయంలో మనల్ని మనం రక్షించుకోవడంతో పాటు ఇతరులను ఏ విధంగా రక్షించాలో వివరిస్తూ జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆద్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.నీటిలో మునిగిన వ్యక్తిని ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలి,గ్యాస్ బండ లీక్ అయితే ఏ విధంగా అరికట్టాలో వివరంగా అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, ఎంపిడివో లు తహశీల్దార్ లు, ఎన్‌డిఆర్ అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మంచిర్యాల,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం 2024 క్యాలెండర్ను జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల విధులలో నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రముఖ పాత్ర వహిస్తారని, ఉన్నతాధికారుల ఆదేశాలను సమర్థవంతంగా పాటిస్తూ సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు గీట్ల సుమిత్, ప్రధాన కార్యదర్శి కమ్మల గోవర్ధన్, ఉపాధ్యక్షురాలు కవితారాణి, సంయుక్త కార్యదర్శి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన సాయిబాబా వార్షికోత్సవాలు

**ఖానాపూర్,ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్ :**

సాయి బాబా 27 వ వార్షికోత్సవ వేడుకలల్లో భాగంగా సోమ వారం రోజున ద్వాజరోహనము ,పారాయణ మండపమున పున్యవచానము,180 మందితో పారాయణ ప్రారంభము వంటి పలు కార్యక్రమాలు జరిపారు. హనుమాన్ ఉత్సవ విగ్రహ దాత విలాస్ విగ్రహాన్ని కమిటికి అందించరు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీ సాయిబాబా ఆలయ 27వ వార్షికోత్సవం కార్యక్రమాలను ఆలయ కమిటీ వారు ప్రారంభించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజు నుండి 12వ తారీకు వరకు జాతర మహోత్సవం సంబంధించిన కార్యక్రమాలు, ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా జాతర మహోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంగరంగ వైభవంగా జరుపుతామని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు జాతర కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి కొక్కుల ప్రదీప్ , కోశాధికారి శేఖరయ్య , కల్వకుంట్ల నారాయణ , శ్రీనివాస రెడ్డి , గంగా రావు , లక్ష్మణ్ రావు బక్క శెట్టి కిషోర్ , మహాజన్ జితేందర్ , మడిగల గంగాధర్ , ఖానాపూర్ సిఐ మోహన్ , ఎస్సై లింబాద్రి , రజనీకాంత్ ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## నిర్దేశించిన లక్ష్యాలను చేరేందుకు నిబద్ధతతో పని చేయాలి
### ఏరియా జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

ఉద్యోగస్తులు సింగరేణి కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించి, తమకు కేటాయించిన పనులను తమ పనితనాన్ని మెరుగుపరచుకొని నిబద్ధతతో పని చేయడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సమీక్ష సమావేశంలో ఏరియా జీఎం ఏ.మనోహర్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించాలని సింగరేణి సంస్థ సి & ఎండీ బలరాం ఆదేశాలనుసారం సోమవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కమిటీ చైర్మన్ ఏ.మనోహర్, కన్వీనర్ ఏ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకే5 గనిపై మొదటి రెండవ మూడవ షిఫ్ట్ లలో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఉపరితల గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం, ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సత్యనారాయణ, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాస్, ఏజీఎం ఈ అండ్ ఎం ఎం.నాగరాజు, డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్కే ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి పి.రాజన్న, కేకే 5 గని మేనేజర్ భూ శంకరయ్య, గని ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి
### డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఫౌండర్ రాయమల్లు

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

మారుతున్న నేటి పరిస్థితుల్లో ఆత్మ రక్షణ కోసం విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఫౌండర్ మాస్టర్ రాజమల్లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గురునానక్ గార్డెన్ లో ఆదివారం ధర్మపురి పట్టణంలో జరిగిన కరాటే పోటిల్లో వివిధ బెల్టులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుంగ్ ఫూ నేర్చుకుంటే ఆత్మ స్థైర్యంతో పాటు ఆత్మ నిబ్బరం అలవడుతుందన్నారు. మారుతున్న జీవన శైలిలో చాలామందికి ఫిట్ నెస్ సమస్య వేదిస్తుందని, మనిషి పూర్తి ఆరోగ్యంగా, ఫిట్ నెస్ సాదించాలంటే మార్షల్ ఆర్ట్స్ అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేకంగా యువతులు చదువు, వివిధ పనుల రీత్యా కుటుంబానికి దూరంగా ఉండే పరిస్థితుల్లో మార్షల్ ఆర్ట్స్ ఉపయోగ పడుతుందన్నారు. లక్షెట్టిపేట నుండి 50 మంది విద్యార్థులు పోటీలో పాల్గొంటే 37 మంది ఎల్లో బెల్ట్, పర్పల్ బెల్ట్ ఒకటి, గ్రీన్ బెల్ట్ ఒకటి గెల్చుకున్నరన్నారు. వారికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్రాగన్ కుంగ్ ఫూ అకాడమీ అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి కస్తూరి ప్రవీణ్, సీనియర్ మాస్టర్లు రమణ, ముజాయిద్, చంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివి
### డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ,ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టి లేనివని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని గాంధీ భవన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి దివంగత పొద్దుటూరి నర్సారెడ్డి సంస్మరణ సభ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షులుగా మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేసారని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు ముద్దుగా నరసన్న బాపు అని పిలిచేవారని గుర్తు చేశారు. ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని అన్నారు. తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహానీయుడని కొనియాడారు. మన మధ్యల నరసారెడ్డి బాపు లేకున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సరికాదు
### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన చారవానిలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవి పోయిన బాధలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు మతిభ్రమించిందని, ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడాలో నేర్చుకోవాల్సిందిగా బాల్క సుమన్ కు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిస్తే బాల్క సుమన్ ఇంటి నుండి బయటకు రాలేడన్నారు. ఇలాంటివి ఇంకొకసారి మాట్లాడితే సుమన్ కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## సింగరేణిలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని జీఎం కు వినతి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ లో రక్త నిలువలు పెంచాలని కోరుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తనిల్వలు తగ్గినాయని, రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా జిఎం ఏ మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అప్రెంటిస్ లతో రెండు రోజుల్లో రక్త దాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



## చామనపల్లి వాగు బ్రిడ్జికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**వేమనపల్లి,ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సోమవారం చామనపల్లి వాగు బ్రిడ్జి పనులకు,చామనపల్లి పంచాయతీ నూతన భవన నిర్మాణా భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం వేమనపల్లి మండల జడ్పీటీసీ దంపతులు ఆర్ స్వర్ణలత సంతోష్ కుమార్ వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తర్వాత చామనపల్లి గ్రామ ప్రజల కల నెరవేరబోతుంది సాధ్యమైనంత తొందరలో బ్రిడ్జ్ పనులు పూర్తి చేసి ప్రజల రవాణా సమస్యను తొలగిస్తాము అని, అదే విదంగా ఇక్కడ ఉన్నటువంటి నీటి సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. అదే విదంగా ప్రభుత్వం ఇప్పటికే రెండు హామీలను ప్రారంభించిందని ,ఈ పదిహేను రోజులలో మరో రెండు హామీలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్‌ను అందించేలా ప్రణాళికలు ప్రభుత్వం చేస్తుంది అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు చామనపల్లి గ్రామ ప్రజలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## యోగా పోటీలో కొంపల్లి రమేష్ కు ప్రథమ బహుమతి

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.**

కాకా వెంకటస్వామి స్మారక జాతీయస్థాయి యోగా పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన కొంపల్లి రమేష్ కుమార్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో నిర్వహించిన యోగా పోటీలలో 50-60 సంవత్సరాల విభాగంలో కొంపల్లి రమేష్ కుమార్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా యోగా గురువులు, శిక్షకులు ఆయనకు అభినందనల వర్షం కురిపించారు.

